# మదనపల్లె బార్డర్ లో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం..
## మృతులు ఇద్దరూ పెద్దమండెం వాసులే..
## కలిచర్ల బాటవారిపల్లెలో అలుముకున్న విషాదం...

మదనపల్లె క్రైమ్, మేజర్ న్యూస్ : మదనపల్లె మండలంలోని చీకిలబైలు ఆంధ్ర- కర్ణాటక సరిహద్దులో సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు మదనపల్లె తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని పెద్ద మండెం మండలం, కలిచర్ల బాట వారిపల్లెకి చెందిన ఎర్రగొల్ల వెంకట రమణ, శివమ్మ దంపతుల కుమారుడు మోహన(18) ఇంటర్ చదువుతున్నాడు. అదే ఊరికి చెందిన ఎర్రగోల్ల రెడ్డప్ప కుమారుడు సాయికుమార్(23) డిగ్రీ పూర్తి చేశాడు. సాయి కుమార్ అన్న బెంగళూరులో ఉండడంతో అతనిని చూసి ఇద్దరూ బైకులో స్వగ్రామం నుంచి మదనపల్లెకి ద్విచక్ర వాహనంలో వస్తుం డగా



ఆర్టీసీ బస్సు బెంగుళూరుకి వెళుతూ వారి బైకును ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మదనపల్లి తాలూకా సీఐ శేఖర్, ఎస్ఐ రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను 4లో

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్



8లో

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: స్థానిక మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలో పారిశుధ్య పనులపై పురపాలక కార్యాలయం నందు కమిషనర్, పారిశుధ్య విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన మురికి కాలువలు యందు మురికి తీయుటకు కావలసిన అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. పారిశుధ్యానికి ఉపాయోగించే వాహనాల పరిస్థితులను గురించి తెలుసుకున్నారు. ఇంటింటి కసువు సేకరణ ఖచ్చితంగా జరగాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన కాలువలను ఆక్రమించిన ప్రాంతాలను పరిశీలించాలని కమిషనరుకు సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలని, అవగాహన కార్యక్రమాలు జరపాలని తెలిపారు. పట్టణంలో హోటళ్లు రెస్టారెంట్లలో అమ్మకం జరిగే ఆహారాల నాణ్యతపై ప్రతిరోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో కమిషనర్, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




17 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

16 మంగళవారం, జులై 2024 పేజీలు: 08





భూ కబ్జాలకు సంపూర్ణ మద్దతు - జీ హుజూర్ అనడమే వీరి పని

-ప్రశ్నిస్తున్న డోంట్ కేర్ - ఇల్లు లేకుండానే పన్ను బిల్లులు జారీ

- మమల్ని ఏమి పీకలేరు అంటున్న మోనార్కులు - ఎంత ముట్టజెబితే అంత విధేయత

పెనగలూరు లో అధికారుల అండతో ప్రభుత్వ ఆస్తులు స్వాహా,,,

**ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవలు చేయాల్సిన అధికారులు తమకు జీతాలు సరిపోలేదంటూ ప్రభుత్వ ఆస్తులు తమ అబ్బ సొత్తుల బేరానికి పెట్టి కబ్జాదారులకు అరాచక వ్యక్తులకు వత్తాసు పలికి వారికి అండగా నిలిస్తే ప్రభుత్వ ఆస్తులు ఎలా పరుల పాలు అవుతాయో రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో జరిగిన భూకబ్జాలు గాని, ప్రభుత్వ స్థలాల కబ్జాలు కానీ, రికార్డుల ట్యాంపరింగ్ గాని ఇలా ఒకటేమిటి రెవిన్యూ, పంచాయతీరాజ్ తలుచుకుంటే ప్రభుత్వాసులను ఎలా అర్హత లేని వ్యక్తుల చేతుల్లోకి వెళ్తాయో ఇట్టే తెలుసుకోవచ్చు. కబ్జా బాసులకు , అధికార బాసులు అండగా నిలిస్తే జరిగే దారుణాలు ఎలా ఉంటాయో పెనగలూరు మండలం చూస్తే అర్థమవుతుంది.**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ప్రభుత్వ భూములు కానీ స్థలాలు కానీ పేదలకు అర్హత ఉన్న వారికి మాత్రమే చెందాలని, అలాగే ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం ఆదేశాలున్నాయి. అయితే రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో మాత్రం ప్రభుత్వ భూములు అంటే తమ అబ్బ సొత్తులా భావించి ఎక్కడికక్కడ కబ్జాలు చేసి దోచుకున్న భూకబ్జాదారులకు, ప్రజల కష్టాలతో జీతాలు తీసుకుంటున్న అధికారులు తమ విధులను మరచి మద్దతు ప్రకటించడంతో ప్రభుత్వ భూములు కాస్త ప్రైవేటు భూములుగా మారిపోయాయి. అవి ఎంతలా అంటే గత వైసిపి ప్రభుత్వం లో నేరుగా భూకబ్జాదారులే రెవిన్యూ కార్యాలయాలకు వెళ్లి తమకు నచ్చిన విధంగా రికార్డులను ట్యాంపరింగ్ చేసి మార్చి వేసే అంతగా. ఒక్కొక్క రెవెన్యూ విలేజ్ లో వందల ఎకరాల భూములు కబ్జాకు గురై దోచుకుంటున్న అధికారులు మాత్రం తమకు కావలసిన సొమ్ము అందితే చాలు ఫిర్యాదు చేసిన వారిపైనే రివర్స్ కేసులు పెట్టి వేధించే అంతలా పూర్తి సహకారం అందించారు. అప్పటి జిల్లా ఉన్నతాధికారులు కూడా అధికార పార్టీ కాబట్టి చూసి చూడనట్లు వ్యవహరించడంతో రెవెన్యూ కార్యాలయంలో కంటే కబ్జాదారుల దగ్గరే రెవిన్యూ రికార్డుల సమాచారం ఎక్కువ ఉందంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి అనేకమంది ఫిర్యాదు చేసిన, ధర్నాలు చేసిన మరి ఎందుకు ఉన్నతాధికారులు పెనగలూరు మండలంలోని భూకబ్జాలపై చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. మరి ప్రభుత్వ భూములు ఏమైనా ఎవడు కబ్జా చేస్తే వాడి సొంతమవుతాయని అధికారులకు జీవో ఏమైనా ఇచ్చారో తెలియదు కానీ కబ్జాల విషయం పట్టించుకునే దాఖలాలు కనిపించడం లేదు. మరి దీనికి ముఖ్య కారణం కబ్జాదారుల నుండి వీరికి అందిన బహుమతులో లేక కబ్జా లో వీరికి కూడా వాటా ఉందో తెలియదు కానీ కబ్జాదారులకు పూర్తి అండదండలు అందించి వారికి అన్ని విధాల హక్కులు కల్పించిన రెవెన్యూ అధికారులు 4లో

# రైతులను ముంచిన నకిలీ ఉల్లి విత్తనాలు



తొండూరు మేజర్ న్యూస్ రైతు దుక్కి సిద్ధం చేసుకుంటున్నారని అనుకుంటున్నార్నా అదేం కాదు ఉల్లి విత్తనాలు వేసి నెల రోజులైనా మొలకెత్తక పోవడంతో  ఇలా కలియ దున్నుతున్నాడ్ను వైయస్సార్ జిల్లా పులివెం దుల నియోజకవర్గం తొండూరు మండలంలోని భద్రంపల్లెకు చెందిన నాగరాజు కిలో ఉల్లి విత్తనాలు రూ.1100 పెట్టి కొనుగోలు చేసి మూడెకరాల్లో  వేశారు. ఇప్పటికే మొక్కలు పచ్చగా పెరగాల్సి ఉండగా, మొలకలే రాలేద్ను ఇక మొల కెత్తే అవకాశమూ లేదని ఆదివారం పంట మొత్తం కలియు దున్నేశార్ను నియోజకవర్గంలో సుమారు 470 ఎకరాల్లో ఉల్లి పంట వేశారు. ఇప్పటికే 84 ఎకరాల్లో పంటను రైతులు తొలగించారు ఓ ప్రైవేట్ కంపెనీలో కొన్న విత్తనాలు ముంచాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ అనుమతులు కల్పించండి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేయబోవు భారతదేశ ప్రథమ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్ర ఆవిష్కరణ కోసం స్థలం కేటాయింపు విగ్ర పర్మిషన్ కోసం కడప జిల్లా విగ్రహకమిటీ మెంబర్స్ అయినజిల్లా రోడ్డు భవనాల  ఎస్ఈబి ప్రభాకర్ నాయుడుకి రాష్ట్ర అధ్యక్షులు యారపురెడ్డి సురేంద్ర రెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ కమిటీ స్టేట్ డైరెక్టర్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి ఇరువురు కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ పర్మిషన్  కోసం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాలవ శ్రీలత రెడ్డి  నేషనల్ కన్వీనర్ నల్లపురెడ్డి వెంగళ రెడ్డి పాల్గొనడం జరిగింది

# స్వాతి నక్షత్ర ప్రత్యేక పూజలు



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలో  వెలిసిన లక్ష్మీనర సింహస్వామి దేవాలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం సహస్రనామార్చన కలిశారాధన పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో దర్శనాన్ని కల్పించారు ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు నాగరాజు స్వామి రమణ ఆధ్వర్యంలో స్వాతి నక్షత్ర ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీనర సింహస్వామి గోవిందా గోవిందా నామస్మరణతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు  పాల్గొన్నారు.

# 22న డిగ్రీ విద్యార్థులకు వైవా వోస్ పరీక్ష

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు వైవా-వోస్ నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొ. ఎన్. ఈశ్వర రెడ్డి తెలిపారు. లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ ఫీజు చెల్లించిన విద్యార్థులు వైవావోస్‌కు కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు లాంగ్ టర్మ్ ఇంటర్‌షిప్ ప్రాజెక్ట్ రికార్డు హార్డ్ కాపీని సమర్పించాలన్నారు. అనుబంధ డిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులు అందరూ విద్యార్థులకు సమాచారం అందించాలని కోరారు.

# సిద్ధవరం బాలుడికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండలంలోని ఎగువ సిద్ధవరం గ్రామానికి చెందిన సూరే కుశాంకు కుమార్‌రెడ్డి అనే రెండు సంవత్సరాల బాలుడికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించిందని బాలుడి తల్లి దండ్రులు ఏ ఆర్ కానిస్టేబుల్ సురే శివకుమార్ రెడ్డి సౌమ్య దంపతులు తెలిపారు. బాలుడి తల్లిదండ్రుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాలుడు మంచి జ్ఞాపకశక్తి కలిగి ఉండడంతో అతనికి అన్ని రకాల పరీక్షలు చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు ఇంగ్లీష్ నెలలు వారాలు ఏబిసిడిలు రైమ్స్  శరీర భాగాలు జంతువుల పేర్లు ఒకటి రెండు మూడు అంకెలు సంఖ్యలు పువ్వులను గుర్తించడం శ్రీరామ రామ రామేతి శ్లోకం చెప్పడం యాక్షన్ పదా లు ఇవన్నీ బాగా గుర్తుపెట్టుకుని ఎక్కడ అడిగితే అక్కడ అవలీల గా చెప్పు చుండడంతో తాము బాలుడి నడవడికలు జ్ఞాపకశక్తిని అన్నిటిని వీడియో చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపించడం జరిగిందన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు అవన్నీ పరిశీలించిన తర్వాత తమ బాలుడికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కుతున్నట్లు తెలిపారు. అనంతరం బాలుడి ఫోటోను ఆన్లైన్లో వారికి పంపించాలని తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ యాజమాన్యం బాలుడికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం ఇచ్చినట్లు ఆన్లైన్లో రికార్డు చేసినట్లు తెలిపారు. అలాగే సర్టిఫికెట్లు మేమెంటో మెడల్స్‌లను కూడా బాలుడికి పంపించినట్లు తెలిపారు. ఈ శుభ సమయాన్ని పురస్కరించుకొని బాలుడి అబ్బ సూర్య నారాయణరెడ్డి ,నానమ్మ తులసమ్మ, పెదనాన్న మల్లికార్జున రెడ్డి ,పెద్దమ్మ మంజుల, అక్కలు భవిష్య రెడ్డి హన్సిక రెడ్డి హర్ష వ్యక్తం చేస్తూ తమ సంతోషాన్ని గ్రామ ప్రజలతో పంచుకున్నారు.

# హెల్మెట్ ధరించండి-ప్రాణాలు కాపాడుకోండి : సిఐ



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం, మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సిఐ సీతారామిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, కడప వారి ఆదేశానుసారంగా అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి ఇన్‌చార్జ్ సెక్ర టరీ, కె.ప్రత్యూష కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు, పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్‌నంబర్: 116/ 2024 లో ఆదేశాలు జారీ అంశాల అవగాహన కొరకు కడప ఆర్టీసీ బస్టాండ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా కుటుంబ సంక్షే మాన్ని గుర్తించు కోవాలి, వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహన దారులకు క్షేమమని తెలిపారు. హెల్మెట్ వాడక పోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్లు, ఏపీఎస్‌ఆర్టీసీ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

# అబ్దుల్ మజీద్‌కు వైవీయూ డాక్టరేట్



కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగివేమన విశ్వ విద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ పరిశోధకులు షేక్ అబ్దుల్ మజిద్ కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. వైవీయూ బిజినెస్ మేనేజ్మెంట్ సహ ఆచార్యులు డాక్టర్ పి. సరిత పర్యవేక్షణలో " ఏ స్టడీ ఆన్ హ్యూమన్ రిసో ర్స్ ప్రాక్టీసెస్ ఆఫ్ సెలెక్ట్ సోషల్ ఎంటర్ పెన్యూర్ షిప్ ఆర్గనైజేషన్ ఇన్ సదరన్ స్టేట్స్ ఆఫ్ ఇండియాఅన్న అంశంపై ఈయన చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి  తెలిపారు. బిజినెస్ మేనేజ్మెంట్ శాఖ అధ్యాపకులు, పరిశోధకులు,  విద్యార్థులు డాక్టరేట్ పొందిన షేక్ అబ్దుల్ మజీద్‌ను అభినందించారు.

# 30 నెలలు పెండింగ్ వేతనాలని వినతి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు 30 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వ డంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై మండిపడ్డారు. కలసపాడు మండలంలో స్వచ్ఛభారత్ కార్మికులుగా దాదాపు 40 మంది 13 సంవత్సరా లుగా పనిచేసే కార్మికులకు 30 నెలలు పెండింగ్ వేతనాలు  ఇవ్వాలని, ఎంపీడీవో కోటేశ్వరరావుకి స్వచ్ఛ భారత్ కార్మికులు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఏఐ టీయూసీ నాయకులు మాట్లాడుతూ 30 నెలలు వేతనాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పాల పదార్థా లు ఏ ఒక్క షాపుకు వెళ్లిన మీకు ఇవ్వము అని ముఖం మీద చెప్పే స్తున్నారు. ఎవ్వరు కూడా ఇవ్వడం లేదు, ఎన్ని రోజులు మాకు ఈ బాధలు, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ కార్మికులను ఏర్పాటు చేసి, క్లీన్ అండ్ గ్రీన్ ఇండియా మార్చే విధంగా ఫోటోలు తీసుకోవడం, తప్ప కార్మికులకు ఎటువంటి న్యాయం జరగలేదు, రాజకీయ వేధింపులు, అధికారుల వేధింపులతో, మరోపక్క జీతాలు అందగా ఆత్మహత్యలే శరణ్యమని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సీపీఐ మండల కార్యదర్శి సునీల్, చిన్నరామయ్య, వెంకటేశ్వర్లు, చిన్నక్క, వెంగటమ్మ, హైదర్‌వలి, జయమ్మ, కుమారి, యేసయ్య  ఏలియా, ధనం, స్వామి రంగమ్మ, పెద్దిటి రాజు బాబు  ఓబులమ్మ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

## జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్:  రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 12.07.2024న జీవో యం.యస్ నెం. 82ను జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్  హిమాన్షు శుక్లా తెలిపారని ఈ మేరకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్ ) తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని ఆయన వివరించారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగిం చుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో వైఎస్ఆర్ అభిమాని మృతి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమమిళ్ల మండలం కవలకుంట్ల గ్రామ వాసి అయిన మాదన పెద్దబాల సుబ్బయ్య 54 సం.లు బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తగా బాల సుబ్బయ్య రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనే వాడు. ఇతను కవలకుంట్ల జడ్పీ హైస్కూల్‌లో వాచ్‌మెన్ (జీతం 6000) గా పనిచేస్తూ ఉండేవాడు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇతనికి వాచ్‌మెన్‌గా  తీసేస్తున్నాము అని తెలుగుదేశం పార్టీ వారు చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురై బ్రెయిన్ స్ట్రోక్ తో తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్య క్షులు సీఎం భాష, చెన్నురాజశేఖర్, రంగసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ చిత్త రవిప్రకాష్ రెడ్డి, గాజులపల్లె రవి చంద్రారెడ్డి  ఎర్రసాల సర్పంచ్ రమణయ్య పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం అమలు చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యం

టీడీపీ నాయకుడు యంబడి కిరణ్



కలసపాడు:మేజర్ న్యూస్: తల్లికి వందనం పథకం గురించి వస్తున్న వదంతులు నమ్మవద్దని కలసపాడు మండలంలోని సింగరాయపల్లె తెలుగు దేశం పార్టీ నాయకులు యంబడి కిరణ్ అన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించిన విధి విధానాలు తొందరలోనే ప్రకటిస్తారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారము ప్రతి విద్యార్థికి 15వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆగష్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 183 అన్నా క్యాంటీన్ లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇద్దరు పిల్లలు ఉన్నా ముగ్గురు ఉన్నా అమ్మ ఒడి ఇస్తాం అని అబద్దాలు,చెప్పి ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరికే అమ్మఒడి ఇచ్చిందిఅందరికీ. తెలిచిందేన్నారు. వైసీపీ ప్రభుత్వం. అబద్దాలకు, అసత్యాలకు అంతర్జాతీయ స్థాయిలో వైసీపీ పేటెంట్ పొందిందని ఎద్దేవా చేశారు. తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. మన టిడిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో నెల రోజులు కాకుం డా నే ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని, ఫింఛను, ఇసుక, తల్లికి వందనం పథకాలపై దుష్ప్రచారం చేయటం వైసీపీ నాయకులకు తగదు అని తెలుగుదేశం పార్టీ నాయకులు యంబడి కిరణ్ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు.

# ప్రతి ఒక్కరికి తోడుగా నిలుస్తా

ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి భరోసా





పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రజలకు తోడుగా అండగా నిలుస్తానని ఏ సమస్య తలెత్తిన తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సోమవారం పులివెందులలోని తన నివాసంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా ప్రజల సమస్యలు అడిగి తెలుసు కుంటూ అర్జీలను అందుకున్నారు. అనంతరం ఫోన్ ద్వారా అధికారులతో మాట్లా డి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తానని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. రావాల్సిన బిల్లులపై కాంట్రాక్టర్లు ఎంపీ వద్ద తమ గోడును వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, వైకాపా నాయకులు, పద్మనాగిరెడ్డి, రవి, వైస్‌చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్బాషా, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హాకీ క్రీడాకారులకు సన్మానం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ కడప హాకీ అసోసియేషన్ వారు జిల్లా ప్రెసిడెంట్ రవిచంద్ర జిల్లా సెక్రెటరీ శేఖర్ సీనియర్ అండ్ ఎక్స్ కడప హాకీ ప్రెసిడెంట్ శ్రీనివాసులు వీరందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా తెలియజేస్తూ పులివెందులలో 10/7/24 వ తేదీ నుండి జరుగుతున్న 2 ఇండియా జూనియర్ మెన్ ఉమెన్ హాకీ టోర్నమెంట్ సందర్భంగా 14/7/24వ తేదీ సాయంత్రం పులివెందులలో లోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ కడప జిల్లా సీనియర్ హాకీ క్రీడాకారులకు సుమారు 50 మందికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం



సుండపల్లె మేజర్ న్యూస్ మొక్కల పెంపకం మనందరి బాధ్యత అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. ప్రతి విద్యార్థి మొక్కల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. పాఠశాల భవనం చుట్టూ సుమారు 70మొక్కలను విద్యార్థులు నాటారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ఉపాధ్యాయులు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. మొక్కల పెంపకాన్ని చిన్నప్పటినుండే విద్యార్థులకు అలవాటు చేయాలన్నారు. అనంతరం పాఠశాలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాల భవనం ఊరికి దూరంగా ఉండడంతో విద్యా ర్థులు ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే కాంపౌండ్ మంజూరు చేసేలా చూడాలని ఉపాధ్యాయులు కోరారు. తక్షణమే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, ఎస్ఐ ఎస్.కె. ఎం హుస్సేన్, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప, టిడిపి నాయకులు శివకుమార్ నాయుడు, మేకల మహబూబ్‌బాషా, సురేష్ నాయుడు, ఆనంద్‌నాయక్, దామోదర్ నాయుడు, శివరాంనాయుడు, ఎర్రంరెడ్డి, శివారెడ్డి, యూనియన్ భాష, జనార్ధన్, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి, రామ శ్రీనివాసులు, భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి మృతి



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి మృతి చెందినట్లు తాలూకా ఎస్సై రవికుమార్ తెలిపారు. మదనపల్లె బసిని కొండలో ఆదివారం రాత్రి కారు ఢీకొని చౌడేపల్లికి చెందిన రైతు సుధాకర్ కుమారుడు ఆదర్శసాయి(21), అతని స్నేహితుడు నీరుగట్టుపల్లెకు చెందిన గురప్ప (21) ఆదివారం బుల్లెట్ వాహనములు బోయకొండకు వెళ్లారు. అమ్మవారి దర్శనం చేసుకుని తిరిగి మదనపల్లికు ఇద్దరు బైకులు వచ్చారు. చీకటి పడ్డాక తిరిగి బైక్లో స్వగ్రామానికి మదనపల్లె నుండి చౌడేపల్లికి వెళుతుండగా, మార్గమధ్యంలోని బసినికొండ నిమ్మనపల్లె రోడ్డు సర్కిల్లో కారు బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు యువకులు కోమాలోకి వెళ్లారు. వారికి మదనపల్లె సర్వజన బోధనాస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి, అక్కడి నుండి తిరుపతి రుయాకు తరలించారు. రుయాలో సోమవారం సాయంత్రం సిపి చదువుతున్న విద్యార్థి ఆదర్శ సాయి మృతి చెందడంతో మదనపల్లె ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తంలించారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక బైరెడ్డి లక్ష్మిరెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ప్రముఖ హైకోర్టు లాయర్ (హైదరాబాద్) బైరెడ్డి లక్ష్మిరెడ్డి వ్యక్తిగా మత సామరస్యానికి ప్రతీక అని అన్వారే ముస్తఫా మసీదు కమిటీ సభ్యులు అబ్దుల్ గఫూర్ (భాప) కొనియాడారు టెక్కయ చేను వీధిలో ఉన్న అన్వారే ముస్తఫా మసీదు పైభాగం (గుమ్మజ్) మీనార్లను నిర్మించడానికి కమిటీ వారు బైరెడ్డి లక్ష్మీరెడ్డిని జంకాణం ఇలియాస్ ద్వారా తెలియపరిచారు వారు వెంటనే స్పందించి స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ రెడ్డి సుశీలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మసీదు కమిటీ సభ్యులకు 50 వేలు వితరణ అందజేశారు ఆయన మాట్లాడుతూ మసీదు పనులు పూర్తి కావడానికి సహకరిస్తానని వెల్లడించారు మసీదు కమిటీ సభ్యులు బైరెడ్డి లక్ష్మిరెడ్డినీ కృతజ్ఞతలతో శాలువా కప్పి సన్మానించారు

# సోమల మండలంలో రోడ్డు ప్రమాదం

మృతుడు చైతన్య కుమార్గా గుర్తింపు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్ : సోమల మండలంలో సోమవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో నిమ్మనపల్లి మండలానికి చెందిన ఓ యువకుడు మృత్యువాత పడ్డాడు. దీంతో నిమ్మనపల్లి మండలంలోని బాలినాయునిపల్లె గ్రామం, కత్తిరోళ్ల పల్లెలో విషాదఛాయలు అలముకున్నాయి. ఘటనపై నిమ్మనపల్లి ఎస్సై లోకేష్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. సోమల మండలం, కందూరు సమీపంలోని మదనపల్లి రోడ్డు, పగడాల వారి పల్లె వద్ద సోమవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు చనిపోయిన సంగతి తెలిసిందే. సంఘటన స్థలాన్ని సోమల ఎస్సై శివ శంకర్ పరిశీలించి పంచనామా అనంతరం మృతుడు నిమ్మనపల్లి మండలం, కత్తిరోళ్ల పల్లికి చెందిన చైతన్య కుమార్‌గా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు సదుం మండలం, కంచర్లపల్లికి బైకుపై వెళ్లి పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని కందూరు మదనపల్లె రోడ్డులోని పగడాల వారి పల్లె వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చైతన్య కుమార్ అక్కడి కక్కడే మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కలికిరికి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించా మన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**కత్తిరోళ్లపల్లిలో అలుముకున్న విషాదం**

సోమల మండలం, కందూరు సమీపంలోనే పగడాల వారి పల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిమ్మనపల్లి మండలం బాలి నాయుని పల్లె పంచాయతీ కత్తిరోళ్లపల్లెకు చెందిన చైతన్య కుమార్ మరణ వార్త గ్రామములో తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రైతులు,మండి యజమానులు సమన్వయంతో ముందుకు సాగాలి

ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆసియా ఖండంలోనే టమోటాల ఎగుమతుల్లో అగ్ర స్థానంలో ఉన్న మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డులో కొనసాగుతున్న విధానాలపై టొమోటో రైతులు గళం విప్పారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ సందు రైతులు, కమిషన్ ఏజెంట్లు,వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మార్కెటింగ్ ఏడియం తుకారాం త్యాగరాజు, మార్కెట్ కార్యదర్శి అబిలాష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ముఖ్యంగా మార్కెట్ సందు పదిశాతం కమిషన్,జాక్ పాట్ విధానం,క్రెట్లకు బాడుగ,అన్ లోడింగ్ బాడుగతోపాటు గ్రేడింగ్ కూలీలు,క్రేట్స్ పైన ఎత్తులు పెట్టడం మొదలుకొని పాడిన వేలంపాట మొత్తం లోను బిల్లు వేసిన తరువాత కొంత మొత్తం కోత విధించే విధానాల వలన రైతులు చాలా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తు, వీటికి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.రైతులు ఈ అంశాలపైన కమిషన్ ఏజెంట్లను ప్రశ్నిస్తే ధరలు తగ్గించి నష్టం కలిగించడం కొనసాగుతూ వస్తోందని పేర్కొన్నారు.వీటిపై కమిషన్ ఏజెంట్లు స్పందిస్తూ రైతులు వారి సొంత క్రెట్లలో టొమోటోలు తీసుకు వస్తే దానికి బాడుగ తీసుకోమని చెప్పారు.వేలం పాడే సమయం పైన, క్రెట్స్ ఒక దానిపై మరో క్రేట్ నాలుగు వరసలు పేర్చడంపైన వ్యాపారులు, రైతులు, కమిషన్ ఏజెంట్లు కలిసి చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. అయితే తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతు వుండటంపైన రైతులు, కమీషన్ ఏజెంట్లు సమన్వయంతో సమస్య లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇది తిరిగి పునరా వృతం కాకూడ దని ఆదేశించారు. రైతులు రాత్రి సమయంలో నిద్రపోవడానికి ఏర్పాటు చేసిన రెస్ట్ హౌస్‌లో ఏసి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. యార్డులో నుండి బయటకు వాహనాలు వెళ్లడానికి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుపైన పరిశీలిస్తా మన్నారు. ముందుగా ఎమ్మెల్యేకి మండి యజమానులు పుష్పగుచ్చం అంద జేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో మండి యజ మాను లు ముసలికుంట నాగయ్య, మస్తాన్, గౌస్, ఖాదర్‌వలి, కేవీఆర్ ఇతర యజమానులు, రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీటీ ప్రభుత్వ కళాశాలను ప్రగతి పథంలో నడిపించండి

## ప్రిన్సిపాల్‌కి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని చారిత్రాత్మక బి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు.వెంటనే ఆయన స్థానిక శాసనసభ్యులు షాజహాన్ బాషాని కలిసి కళాశాల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు గురించి చర్చించారు.కళాశాల ప్రగతికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని శాసనసభ్యులు షాజహాన్ భాషా హామీ ఇచ్చారు.అనంతరం డాక్టర్ పి.బాబు కళాశాలలోని ప్రతి డిపార్ట్మెంటును సందర్శించి సూచనలిచ్చారు. కళాశాలకు చెందిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ బీటీ కళాశాలలో ఉన్న సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరిస్తామని,ఇకముందు ఇక్కడ ఎలాంటి సమస్యలు ఉండవని అందువలన విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి సందేహాలు పెట్టుకోకుండా తమ బిడ్డలను బీటీ కళాశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా

## హర్షం వ్యక్తం చేసిన కళాశాల యజమాన్యం

మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక అటానమస్ (స్వయం ప్రతి పత్తి) యూజీసీ న్యూఢిల్లీ ద్వారా హోదా లభించినట్లు కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి, కళాశాల అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లపాటు ఈ హెూదా ఉంటుందన్నారు. దీనివల్ల కళాశాల విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. మరింత నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. అటానమస్ ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలు కోర్సులు మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు.విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి సారించడంతోపాటు పారిశ్రామిక శిక్షణ ఇచ్చేందుకు ఈ గుర్తింపు ఎంతగానో దోహదపడుతుందన్నారు.కళాశాల సిబ్బంది,పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమిష్టి కృషి వల్ల ఈ హోదా లభించిందని వారు స్పష్టం చేశారు.

# డెంగ్యూ పైన అవగాహన కార్యక్రమం




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం పెద్ద రంగాపురం గ్రామంలో పులివెందుల లయోలా డిగ్రీ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కొత్త విద్య విధానం ప్రకారం మొదటి సంవత్సరం అయిపోయిన తర్వాత విద్యార్థి విద్యార్థినులు కమ్యూనిటీ సర్వే ప్రాజెక్ట్ ఇంటర్నిప్ చేయాలి ప్రస్తుతం డెంగ్యూ ఫీవర్ భారతదేశం లో తీవ్రంగా ఉండటం వలన బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రుంగ్ ఎడ్యుకేషన్ పిల్లలు అవగాహన కార్యక్రమం లో నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు.దాని ప్రకారం లయోలా డిగ్రీ కాలేజీ విద్యార్థి విద్యార్థినులు పెద్దరంగాపురంలో మురికి కాలువలో నిలబడి ఉన్న నీళ్ళని శుభ్రం చేశారు. డ్రైనేజ్ అడ్డం తొలగించారు.గ్రామ ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే రోగాలను గురించి వివరించారు. ఆ గ్రామంలో నివసిస్తున్న వెన్నపూస రామకేశవ రెడ్డి కావలసిన సామెతలను అందించి మరియు పిల్లలకు అల్పాహారం అందించారు.

# ఆ బాసులకు ఈ బాసుల అండ..

మొదటిపేజీ తరువాయి

మాత్రం బాగానే లాభపడ్డారు. ఇప్పటికైనా నూతన కలెక్టర్ పెనగలూరు మండలంలో జరిగిన భూతందాపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇంటి పన్నులతో విలువైన స్థలాలు స్వాహా,,**

ఇల్లే ఉండదు కానీ ఇంటి పన్నులు మాత్రం ఇస్తారు. ఇదేమని అడిగితే మమ్మల్ని ఎవరు ఏమి పీకలేరు, మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం మా ఇష్టం వచ్చినవారికి పన్నులు ఇస్తాం,ఏమైనా చేస్తాం అంటూ కొందరు సెక్రటరీ లు దొంగ పట్టాలు సృష్టించి ఇతరుల స్థలాలు,ప్రభుత్వ స్థలాలు కాజేసే వారికి మద్దతు ఇస్తుండడం తో విలువైన ప్రభుత్వ స్థలాలతోపాటు, ప్రైవేటు స్థలాలు కూడా కబ్జాదారుల చేతుల్లో చిక్కుకొని విలవిలాడుతున్నాయి. అసలు యజమానులు వచ్చి ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారు కానీ కొందరు అధికారులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఎందుకు ప్రధాన కారణం అధికారిగా పదేళ్లు పనిచేస్తే వచ్చే జీతం కు సమానంగా ఒక్క సంతకం పెడితే వస్తుండడంతో కొందరు అధికారులు అలా భారీగా ముడుపులు చెల్లించే వారికి ఎటువంటి ఆధారాలు లేకుండానే పన్నులు కట్టినట్లు, కరెంటు మీటర్ల కు సిఫారసులు చేస్తూ ఎంచక్కా లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. మరి పెనగలూరు లో ఇన్ని దారుణాలు జరుగుతున్నా ఉన్నత అధికారులకు మాత్రం చర్యలు తీసుకొనే తీరిక లేదో లేక మండలంలో పనిచేసే అధికారులు మనవారే అనే ఆలోచన ఉందో అర్థం కాలేదు కానీ ఇక్కడ మాత్రం దోచుకు న్నోడికి దోచుకున్నంతల పరిస్థితి తయారయింది. మరి దోపిడీదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులు సామాన్యులకు మాత్రం పని చేయాలంటే ఎక్కడ నిబంధనలు గుర్తొస్తాయి. అంటే సామాన్యులకే నిబంధనలు, తమకు అన్ని విధాల సహకరించే వారికి మాత్రం జి హుజూర్ అంటూ దాసోహం.

# మదనపల్లె బార్డర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

పరిశీ లించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చుడానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**కలిచర్ల బాటవారిపల్లెలో విషాదం :**

మదనపల్లెలోని కర్ణాటక సరిహద్దులో ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందిన పెద్దమండెం మండలం కంచర్ల గ్రామం బాటవారిపల్లెకు చెందిన మోహన్, సాయికుమార్ ఇద్దరు మృతి చెందడంతో మృతుల తల్లిదండ్రులు కుటుంబంలోని బంధువులు కన్నీరు మున్నీరుగా వినిపించడం సూపర్ ల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఎంతో మంచి పేరు తెచ్చుకున్న ఇద్దరు యువకులు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..

# ఉపాధి కూలీల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్యా డిమాండ్



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచా యతీలకు సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు4 వారాలు 5 వారాలు చేసిన పనులకు ఇంతవరకు వారి అకౌంట్లో డబ్బులు వెయ్యలేదు కూలీల సమస్యను అడిగి తెలుసుకుంటున్న ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత ఐదు వారాల నుంచి ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు పనికి తగ్గట్టు వేతనం రాలేదన్నారు రోజువారీగా కూలీ 150 రూపాయలు దాటలేదన్నారు కూలీలకు కనీసం రోజువారి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు టెంట్లు ప్రథమ చికిత్స బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు పనిముట్లు చార్జీలు ఆటో చార్జి ప్రతి వారం బకాయిలు చెల్లించాలి ఇప్పుడు చేస్తున్న పనులకు వారం వారం డబ్బులు ఇవ్వడం లేదు అన్నారు ఇప్పటికీ 100 రోజులు పూర్తిపని కల్పిం చడం లేదు పూర్తి 100 రోజులు పని చేసే విధంగా పని కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గుర్రమ్మ సుమలత సాగరు రాజు గంగయ్య తదితరులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం




రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని గిరిజమ్మ వీధిలో ఉన్న గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు గ్లోబల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహికుడు పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎండిసి సిపిఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏపీ ఎండీసీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపీ ఎండిసి ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. అదేవిధంగా యువత నిరుద్యోగం నుండి కాపాడుకునేందుకు ఇలాంటి అభివృద్ధి సంస్థ ద్వారా అభివృద్ధి పొందవచ్చని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ ప్రార్ధసారథి మాట్లాడుతూ మహిళలకు టైలరింగ్ మగ్గం వర్క్ తోపాటు కంప్యూటర్ కోర్స్ నందు ట్రైనింగ్ ఇస్తున్నామని ప్రతి గ్రామంలో యువతకు మహిళలకు ఉపయోగపడే శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు మంగంపేట నందు టైలరింగ్ మగ్గం వర్క్ నందు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు పాలింకోట పద్మావతి, హారిక, పవిత్ర, గంగాదేవి, మహిళలు పాల్గొన్నారు.

# వాకర్స్ సేవలు అభినందనీయం

## డాక్టర్ జయభాస్కరరావు



నందలూరు, మేజర్‌న్యూస్: మండలంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధులు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్, రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బచ్చు జయభాస్కరరావు పేర్కొన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ విశాఖ పట్నం ప్రధాన కార్యాలయం నుండి వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొండూరు శరత్ కుమార్ రాజు ద్వారా నందలూరు వాకర్స్ క్లబ్ ప్రతినిధులకు మంజూరైన ఐడి కార్డులు మరియు అవార్డులను విభా ఎరు డైట్ స్కూల్ చైర్మన్, రైల్వే మెడికల్ ఆఫీసర్ బచ్చు జయ భాస్కరరావు చేతులు మీదుగా స్థానిక పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జయభాస్కరరావు మాట్లాడుతూ నందలూరు వాకర్స్ క్లబ్ ద్వారా ప్రతినిధులు చేస్తున్న ప్రజా సేవలను గుర్తించి విశాఖ పట్నం బ్రాంచ్ వారు అవార్డులను ప్రధానం చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంత సమయాన్ని కేటాయించి తమ ఆరోగ్య పరిరక్షణ కోసం తప్పనిసరిగా న్యాయం చేయడం వాళ్ల దినసరిలో భాగంగా చేసుకోవాలని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. వాకింగ్ ద్వారా ఎన్నో లాభాలు సమకూరుతాయని మానసిక ఉత్సాహంతో పాటు శరీర దృఢత్వం పడి అనారోగ్యాలు దరికి చేరమని ఆయనఅన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ మన్నెం రామ్మోహన్, కుర్ర మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, శ్యామ బోయిన గురు ప్రసాద్, గంధం గంగాధర్, గుండు సురేష్ లు పాల్గొన్నారు.

# జీపీఎస్ ఆమోదయోగ్యం కాదు

### ఏపిటిఫ్ జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్



కలికిరి మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీపీఎస్ ఆమోద యోగ్యం కాదని ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా కుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సీపీఎస్ వారంలో రద్దు చేసి ఓపిస్ విధానం తీసుకొస్తామని పదేపదే హామీ ఇచ్చి మాటతప్పి జీపీఎస్ తీసు కొచ్చి మోసం చేసిందని, ఇపుడు కూట మి ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొం దించిన ఫైలుపై గతనెల 12న నాటి ఆర్థికశాఖ కార్యదర్శి రావత్ సంతకం చేసి ఇచ్చిన జీవో నంబరు 54ను తాజాగా గెజిట్‌లో చేర్చడం సమంజసంకాదని కుమార్ యాదవ్ తప్పుపట్టారు. ఉద్యోగులకు నష్టంచేసే గత ప్రభుత్వ విధానాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయొద్దని కోరారు. నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టు ఉద్యోగులకు అధ్యయనం చేసి పాతపెన్షన్ స్కీమ్ ప్రయోజ నాలను పునరుద్ధ రించే విధానాన్ని రూపొందించి మేలు చేకూరుస్తా మన్న హామీని నిలబెట్టు కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే 117 జీవో ను రద్దుచేసి 3,4,5 తరగతులును మెర్జింగ్ చేయడాన్ని ఆపి గతంలో వలెనే 1- 5 తరగతులు కొనసాగేలా చర్యలు చేపట్టి , ప్రభుత్వ బడులను రక్షించాలని, ప్రధానంగా గ్రామీణప్రాంత బడులను బలోపేతం చేసి ,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య నేరిపే అవకాశాలు, సౌకర్యాలు మరింత మెరుగు పరచాలని కోరారు. ఉపాధ్యాయులకు అనవసర యాప్ లభారం తగ్గించి, నాడు నేడు పనుల నుండి పూర్తిగా విముక్తి కల్పించాలని కుమార్ యాదవ్ సూచించారు.

# విద్యుత్ ఎఇ రమేష్ బాబు బాధ్యతలు



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల విద్యుత్ ఎఇగా రమేష్ బాబు సోమ వారం బాధ్యతలు చేపట్టారు. ఆయన బి.కోడూరు మండ లంలో పని చేసే బదిలీ అయ్యారు. కొన్ని నెలల నుంచి మండ లంలో రెగ్యులర్ ఏఈ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు రెగ్యులర్ ఏఈ గా నియమించడంతో ప్రజలు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు రైతులకు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో.ఏ డీ చిన్న స్వామి నాయక్ , కేవీ కృష్ణయ్య నవీన్ టిఎ గురుస్వామి విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్ఆర్ఐటి పాలిటెక్నిక్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పాలిటెక్నిక్ మొదటి సంవత్సరము విద్యార్థినీ విద్యార్థులకు ఏపిఎస్బీటెట్ వారు మార్చి, ఏప్రిల్ 2024లో నిర్వహించిన పరీక్షా ఫలితాలలోస్థానిక సాయి రాజేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి పేర్కొన్నారు.. ఈ ఫలితాలలో ఈఈఈ విభాగం నందు వెంకట మణికంఠ 88.30శాతం, ప్రశాంత్ కుమార్ 84.50శాతం, మెహాజబీన్ 80.30, మెకానికల్లో శివ కుమార్ 81-20శాతం, ఈసిఈ నందు నందిని 87.09శాతం, ఉమా మహే శ్వర్ 84.64శాతం, వెంకటరాముడు 83.82శాతం, సివిఎల్ఈ నందు మానస 84.80శాతం, మోహన్ క్రిష్ణ 76.80%, సుధాకర్ 74.30శాతం శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కిం చుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తమ కనబర చిన విద్యార్థులను చెర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు అభినందించారు.

# అసంతృప్తిగా ఉన్న ఆంజనేయ కొట్టాలు పాఠశాల



ఖాజీపేట మేజర్ న్యూస్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధి లో ఖాజీపేట మండలంలోని ఆంజనేయ కొట్టాల గ్రామంలో పాఠశాల నిర్మా ణం గోడల వరకు వచ్చి నిర్మాణం జరగకపోవడం తో గ్రామంలో పలువురు ప్రజలకు అనుమానాలకు దారి తీస్తుందనడంలో సందేహం లేదు వివరాల్లో కెళితే మండల కేంద్రమైన ఖాజీపేటలోని ఆంజనేయ కొట్టాలు పాఠశాల విషయమై మండల విద్యాశాఖ అధికారి మరియు పాఠశాల భవనం నిర్మాణం కాంట్రాక్టర్ లను వివరణ కోరగా వారు మాట్లాడుతూ ఖాజీపేట మండలంలో సర్వ శిక్ష అభియాన్ గ్రాంట్ కింద టీచర్స్ కాలనీలోని ఓ పాఠశాల సర్వర్ ఖాన్ పేట గ్రామంలోని ఉర్దూ పాఠశాల అదేవిధంగా వీటితోపాటు ఆంజనేయ కొట్టాలు గ్రామంలోని పాఠశాలలు సెలెక్ట్ అయ్యాయి ఆంజనేయ కొట్టాల గ్రామంలోని పాఠశాలకు 16లక్షల రూపాయల గ్రాంట్ ఈ పాఠశాల నిర్మా ణం ఆగిపోవడానికి కాంట్రాక్టర్ కు బిల్లులు రాకపోవడంతో పాఠశాల నిర్మాణం గోడల వరకు ఆపారని కాంట్రాక్టర్ కు మూడు సంవత్సరాలకు 6 లక్షల రూపాయలు మాత్రమే పాఠశాల బిల్లులు వచ్చాయన్నారు పాఠశాల నిర్మాణం జరగాలంటే ఎమ్మెల్యే ప్రపోజల్ పెట్టాలని అంతవరకు వేచి చూడా లన్నారు విద్యార్థులు విషయానికొస్తే విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు అదే గ్రామంలో ఓ రేకుల షెడ్డులో విద్యను అభ్యసిస్తూ కాలం ఎల్ల తీస్తు న్నారు విద్యార్థులకు సరైన స్కూల్ భవనం లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాల వైపు మగ్గు చూపుతున్నారు ప్రభుత్వ పాఠశాలలు ప్రవేట్ పాఠశాలలకు దీటు గా ఉంటున్నాయంటూ ప్రభుత్వాలు గొప్పలు చెప్పడమే తప్ప క్షేత్ర స్థాయిలో చూస్తే పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని గ్రామంలోని పలువురు ప్రజలు వాపుతున్నారు కావున ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థులకు పాఠశాల భవనం నిర్మాణం పునరుద్ధరించాలని గ్రామంలోని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు

# నేటి నుండి చిన్నమండెంలో మొహరం

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుండి మొహరం పండగ ప్రారంభమై అంగరంగ వైభవంగా జరుగుతున్నట్లు ముస్లిం సోదరులు తెలిపారు ఈ మోహరమునకు కడప పెద్ద దర్గా నుండి హజరత్ ఆరిపుల్లా హుస్సేన్ గారిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు చిన్నమండెంలో ఎక్కడా జరిగిందంతా విధంగా మరియు ఘనంగా మోహరం అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరము జరుగుతుంది బాంబే కర్ణాటక తమిళనాడు ఆంధ్ర రాష్ట్రాల నుంచే కాకుండా అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు పాల్గొని తిలకించడం జరుగుతున్నట్లు వారు తెలిపారు బుధవారం రాత్రికి కొబ్బరి ద్యూటీలతో ఊరేగింపు జరుగుతుందని వారు తెలిపారు పీర్లమకంలో కొలువుదీరిన పేర్లకు కులమత భేదాలు లేకుండా అందరూ చదివింపులు ఇవ్వడం జరుగుతుందని మొక్కుబడిన కలిగిన అందరు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కువాళ్లు తీర్చుకోవడం జరుగుతుందని ముస్లిం సోదరులు తెలిపారు

# వ్యక్తి ఆత్మహత్య



కాశినాయన మేజర్ న్యూస్ : అంబ వరం గ్రామానికి చెందిన దాసరి మనో హర్ బాబు అప్పుల బాధ తట్టుకో లేక ఆత్మహత్య చేసుకున్నాడు. అంబవరం గ్రామానికి చెందిన దాసరి బాల నరసిం హులుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. తల్లి చిన్నతనంలోనే చని పోవడంతో పాటు తండ్రి పరిస్థితి బాగా లేక పోవడంతో వారిలో మనోహర్ బాబు పెద్దకుమారుడు కావడంతో కు టుంబ పోషణ భారం, పిల్లల చదువులు, ఆడపిల్లకు పెళ్లిచేసే బాధ్యతలు పడ్డాయి. దీంతో దాదాపు 6 లక్షల రూపాయలు వరకు అప్పులు చేయాల్సి వచ్చింది. అప్పులు ఇచ్చినవారి ఒత్తిడి వస్తుండటంతో పాటు చెల్లెలికి పెళ్లి చేయడం లాంటి సమస్యలతో సతమత మవుతూ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పూనుకున్నారు. స్థానికులు గమనించి కడప రిమ్స్ కు తరలిం చగా అక్కడ చికిత్స పొందుతూ సోమ వారం మృతి చెందాడు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 21న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



కడప ఏడురోడ్ల మేజర్ న్యూస్: ఈవీఎం వద్దు, బ్యాలెట్ పేపరే ముద్దు అన్న నినాదంతో ఈవీఎం వ్యతిరేక జాతీయ ఉద్యమ నిర్మాణం, విస్తరణ, వ్యాప్తిలో భాగంగా ఈ నెల 21న ఆదివా రం నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయమని ఈవీఎం వ్యతిరేక జాతీయ ఉద్యమ నిర్మాత, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమి తి (సీఆర్పీసి), వ్యవస్థాపక జాతీయ సమన్వయకర్త, సంగటి మనోహర్ మహజన సహా మహజన నేతలు పిలుపునిచ్చారు.ఈ మేరకు కడప నగరం లోని నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోనిడాక్టర్బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద, ఆదివారం మహాజన నేతలు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ, అధినేత అవ్వారు మల్లికార్జున.. రాయలసీమ ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక నేత జేవీ. రమణ.. హైకోర్టు న్యాయవాది, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి, ప్రాంతీయ సమన్వయకర్త, షేక్ అమీన్ పీరా జనతా దళ్ సెక్యులర్ (జేడీఎస్), రాష్ట్ర నేత వైఎం ప్రతాప్ రెడ్డి మహారాయలసీమ అభివృద్ధి వేదిక నేత బండెల ఓబయ్య.. రాయలసీమ విద్యార్థి ఉద్యమ నేత మల్లెల జగదీష్.. ఏపీ ఎమ్మార్పీఎస్ నేత బీసీ గంగులు.. డీఎంకే జిల్లా నేత రామచంద్రన్ తో పాటు బీసీ నాయకులు సుబ్రమణ్యం నూకల పెంచలయ్య పీవీ రమణయ్య, చంద్రగిరి లంబోదర మహాజన నాయకులు లక్ష్మీనారాయణ, ఇల్లూరు సురేష్, తతితరులతో కలిసి చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు

# గ్రామ సమస్యలు పరిష్కరించాలి

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాగరాజు వినతి



రాజుపాళెం,మేజర్ న్యూస్: టంగుటూరు గ్రామపంచా యతి లో నెలకొన్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగ రాజు సోమవారం కడప కలెక్టర్ రేట్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యలపరిష్కార వేదికలో వినతి పత్రం అందజేసి నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ కాలనీలో తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలన్నారు తాగు నీరును డైరెక్ట్ పంపింగ్ వల్ల ఆ నీటిని అందుకోవాలంటే ప్రజలు అవస్థలు పడుతున్నా రన్నారు. కాలనీలలో అక్కడక్కడ తాగునీరు నిలువ ఉండేందుకు చిన్నపాటి నీటి ట్యాంకులను నిర్మించాలన్నారు. గ్రామంలోని కొత్తకోటల,బీసీ కాలనీలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకా లంలో బురద నీటిలో ప్రజలు చిన్నపిల్లలు ఆ దారి గుండా వెళ్లాలంటే అవస్థ లు పడుతున్నారన్నారు కొట్టాల గ్రామానికి వెళ్లేందుకు రోడ్డును అభివృద్ధి పరచాలన్నారు ఈ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన పరిష్కారం చేయడం లేదని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఉన్నత అధికారులకు తెలిపామన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదు

### టిడిపి నాయకులు పందిటి దేవిడ్



కడప సిటి మేజర్ న్యూస్: రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరా లైన ఇంకా దళితులపై ఇలాంటి దాడులు జరుగుతూనే ఉన్నాయని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి దేవిడ్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం పెన్నా పేరూరు గ్రామము ఎస్సీ మాల కులానికి చెందిన కదిరి ప్రభాకర్ అనే వ్యక్తిపై రెడ్డికులానికి చెందిన వారి ఇంటి అరుగుపైన కూర్చున్నాడనే నెపంతో కుల దుహంకారంతో వేడి నూనె పోసిన గజ్జల వెంకట సుబ్బారెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. భాధితునికి మెరుగైన వైద్యం అందించి, విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో గద్దం శ్రీనివాసులు, చిన్న పాల్గొన్నారు

సూర్య www.SURYAA.com
16 మంగళవారం, జులై 2024

# జిల్లా క్యాన్సర్ సంరక్షణ శిక్షణ కార్యక్రమం

### హాజరైన డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొండయ్య




మదనపల్లె,మేజర్ న్యూస్ : నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ ఎన్సీడీ జాతీయ కార్యక్రమం కింద మన జిల్లా క్యాన్సర్ సంరక్షణ శిక్షణను నిర్వహించింది. డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొండయ్య మరియు ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శివ ప్రతాప్ మరియు డిప్యూటీ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మదనపల్లిలో డాక్టర్ రిచర్డ్ ఎన్‌సిడి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 160 మంది సభ్యులు శిక్షణ పొందారు.ఇందులో నాలుగు మండలాలకు చెందిన వైద్యులు (వైద్యాధికారులు) ఎంఎల్‌హెచ్‌పి,ఏఎన్ఎంలు పాల్గొన్నారు. వీరిని 8 బృందాలుగా విభజించి నెల రోజుల పాటు శిక్షణ ఇచ్చారు.డాక్టర్ సౌమ్య ఎన్పీఎం విభాగానికి నోడల్ అధికారిగా వ్యవహరించారు.డాక్టర్ తేజస్వి, డాక్టర్ హర్షిత, డాక్టర్ దుర్గా దేవి, డాక్టర్ హిమబిందు ఇక్కడ టీఓటిలు డాక్టర్ రిచర్డ్ సాధారణంగా బహిరంగంగా కనిపించే వివిధ క్యాన్సర్ల గురించి మాట్లాడారు. 30 ఏళ్లు దాటిన వ్యక్తులందరిలో రక్తపోటు, మధుమేహం వంటి సాధారణ ఎన్సీడీలను పరీక్షించుమని డాక్టర్ రిచర్డ్ కోరారు క్యాన్సర్, ఈ క్యాన్సర్లను గ్రామాల్లో పరీక్షించాలని శిక్షణార్థులను కోరారు. భారతదేశంలోని అంటువ్యాధుల కంటే నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు ఎక్కువ మరణాలకు కారణమవుతున్నాయని, గ్రామీణ భారతదేశంలో ప్రజలకు స్క్రీనింగ్, అవగాహన కల్పించడానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# మెడికల్ కాలేజీ ఆకస్మిక తనిఖీ

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలోని మెడికల్ కాలేజీని సోమవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పులివెందుల పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలో ఓ పి విభాగం, రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై మెడికల్ కాలేజ్ సిబ్బందితో సమావేశమై చర్చించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాకారం చేయడంలో ఎన్డీయే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ కలను సాకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సూపరిండెంట్ డాక్టర్ కేవీ విగ్నేశ్వర రావు , ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వినయ్ , డాక్టర్ రమణయ్య , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, శ్రీమతి డాక్టర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కువైట్ సెల్ఫీ వీడియో కథనానికి స్పందించిన పీలేరు ఎమ్మెల్యే



పీలేరు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింత పర్తి గ్రామం బీసీ కాలనీలో నివసించే శివ బ్రతుకు తెరువు కోసం కోయిట్ వెళ్లి నానా ఇబ్బందులు పడుతున్న సెల్ఫీ వీడియో చూసి చలించి, స్పందించిన పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు టీడీపీ గ్రామ సర్పంచ్ మహిత శేషాద్రి రెడ్డి మరియు టిడిపి నాయకులంతా కలిసి వారి ఇంటి దగ్గర వెళ్లి శివ భార్య పిల్లలను ఓదార్చి వారికి ధైర్యం నింపి, వారికి నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. బాధితుడు శివను తన గ్రామానికి రప్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి బాధితుడు శివ స్వగ్రామానికి చేరుకొని ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి తగిన ఆర్థిక సాయం చేస్తూ, ప్రభుత్వం తరపున అన్నివిధాలుగా ఆదుకొంటానని హామీ ఇవ్వను న్నట్లు తెలిపారు.

# గణపతి దేవాలయంలో చోరీ

పీలేరు. మేజర్‌న్యూస్ : పట్టణంలోని షూకుర్ థియేటర్ సమీపంలో ఉన్న అబిష్ట సిద్ధి గణపతి దేవాలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు దేవాలయ కోశాధికారి రంగయ్య సోమవారం పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మహాగణపతి ఆలయంలో గేటు తాళాలను పగలగొట్టి ఆలయంలో ప్రవేశించి రెండు గర్భగుడులలో ఉన్న తాళాలను పగలగొట్టారు. వారికి పనికిరాని వస్తువులను వదిలేశారు. రెండు హుండీలలో ఉన్న డబ్బులు ఎత్తుకొని వెళ్లారు. ఖాళీ ఉండిలను ఆలయం బయట పారేవేసి ఉన్నారు. ఈ విషయాన్ని రంగయ్య సిఐ మోహన్ రెడ్డికు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# కోళ్లబైలు సచివాలయం- 2,హెల్త్ క్లినిక్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : సచివాలయ సిబ్బంది ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. సోమవారం స్థానిక కోళ్లబైలు పంచాయతీలో ఎన్టీఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు కోళ్లబైలు – 2 సచివాలయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభించారు. స్థానిక టిడీపీ నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరుకాగా శ్రీనివాసులు నాయుడుతోపాటు బొమ్మిశెట్టి పురుషోత్తం,రెడ్డి రాయల్, మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయం మరియు విలేజ్ హెల్త్ క్లినికులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆదేశించారు. అంతే కాకుండా అవినీతి రహితంగా,పారదర్శకంగా సేవలను అందిస్తూ ప్రజలకు మరింత దగ్గర కావాలన్నారు.గత ప్రభుత్వం సచివాలయాలను కేవలం ప్రభుత్వ భూములు కబ్జా చేయడం కోసం వాటి వివరాలు రాబట్టుకోవడానికి పరిమితమయ్యాయని ఆరోపించారు.ఇక్కడ అందుబాటులో ఉన్న సిబ్బంది మొత్తం కార్యాలయ ప్రాంగణం మొత్తం 150 మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గంగారపు రామ్మూర్తి నాయుడు,యర్రబల్లి వెంకటరమణ రెడ్డి,నాగూర్ వలి,తమ్మిశెట్టి రామకృష్ణ, చలపతి,కంచర్ల మల్లికార్జున నాయుడు,జెసిబి మధుసూదన్ రెడ్డి, రమేష్, చంద్ర మోహన్, సురేష్, జీవి నాయుడు,పెంచుపాడు స్వామి,జేసిబి వేణు,శివాజీ రాయల్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్‌విపిఎస్ 7వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

### ఆర్‌విపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగులో జరిగిన ఆర్‌విపిఎస్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబడిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ రాయలసీమ ప్రాంతనికి తరవారీగా అన్యాయం జరుగుతూ వస్తుంది. ఎప్పటి ప్రభుత్వం అయినా శ్రీ బాగ్ ఒడంభడిక అమలు చేసి సీమ ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేసి కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలని లేని పక్షంలో ఉద్యమం చేస్తాము అని డిమాండ్ చేసారు. అలాగే ఆగష్టు 4,5 తేదీలలో జరిగే ఆర్‌పిఐఎస్ రాష్ట్ర మహ సభలను జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌విపిఎస్ నాయకులు ఎల్లయ్య, గుంటయ్య, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం

### చిన్నారులను, పాదచారులను వెంటపడి కరుస్తున్న కుక్కలు .. తక్షణమే కుక్కలను నిర్మూలించాలంటున్న ప్రజలు .



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని గడ్డా వీధి, గూడు మస్తాన్ వలీ దర్గా వీధి, బ్యాంకు కాలనీ, దిగువపట్నం కాలనీ, నెహ్రూ నగర్ కాలనీ, ఎస్ పి జి క్వార్టర్స్, గంగమ్మ దేవాలయం వెనుక బాగాన ఉన్న వీధులలో మరియు బెల్లాల వీధిలో వీధి కుక్కలు, పిచ్చికుక్కలు ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా పదుల సంఖ్యలో స్వైర విహారం చేస్తున్నాయి. ఈ వీధి కుక్కల గుంపు వీధుల్లో ఆడుకుంటున్న చిన్నారులపై దాడులు చేస్తూ చిన్నారులను గాయపరుస్తున్నాయి. అంతే కాకుండా వాటిని తరిమేందుకు ప్రయత్నించిన ప్రజలపై మరియు దారిలో సైకిళ్లు, స్కూటర్లపై వెళుతున్న వాహన దారులపై, పాదచారులపై వెంట పడి మరీ కరుస్తున్నాయి. జమ్మలమడుగుమున్సిపాలిటీలోని బేపారి వీధి, గడ్డా వీధి, గూడుమస్తాన్ వలి దర్గా వీధులలో దాదాపు 10 – 15 మంది పిల్లలను వీధి కుక్కలు, పిచ్చి కుక్కలు వెంటపడి మరి గాయపరిచాయి. దీంతో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స కోసం కుక్కలు బారిన పడ్డ చిన్నారులను తీసుకొని వారి తల్లిదండ్రులు గుంపులుగా వచ్చారు. ఈ కుక్కల దాడులను తట్టుకోలేక పట్టణంలోని ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి జమ్మలమడుగు పట్టణంలోని అన్ని వీధుల్లో విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు, పిచ్చి కుక్కలను పట్టుకొని వాటిని చంపేయడం గాని, వాటిని ఊరికి దూరంగా వదిలేయాలని లేకపోతే మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాల్లో చిన్నారులను కుక్కలు గాయపరుస్తాయని ప్రజలు వాపోతున్నారు. మరి మున్సిపల్ అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## CHANGE OF NAME

CHANGE OF NAME KOTTAM LAKSHMI RANGAIAH (Aadhar No.XXXX XXXX 0792),S/o Rangaiah D.NO :6/593-2 , Arts College Road, Prodduturu, Cuddapah District, AP-516360. I hereby declare that, I have changed my daughter name from Kottam Thanusree to Kottam Tanu Shri (Aadhar No : 7541 2972 4070),D/o Kottam Lakshmi Rangaiah in all records such as Aadhar and DOB Certificate and study records.

# ఏపీలో గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు చెప్పిన మాట ప్రకారం కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి నియంత్రణలో భాగంగా విక్రయిస్తున్న ముఠాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రెండు రోజుల క్రితం రేపల్లె మండలం, పెనుమూడి కృష్ణానది వద్ద వైసీపీ నాయకులు మరికొంతమందితో కలిసి 6.5 కిలోల గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పదిమందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. చెప్పిన మాట ప్రకారం, గంజాయి నియంత్రణలో ఏపి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. గంజాయి ముఠాలో కీలకంగా ఉన్న మాజీ సీఎం జగన్ సన్నిహితులు ఒక్కొక్కరిని పోలీసులు ఆట కట్టిస్తున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు మొత్తానికి ప్రధాన ఆదాయ వనరుగా గంజాయి ఉండేదన్నారు. తమ స్వార్థం కోసం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే పిల్లలకు గంజాయి అలవాటు చేసిన దుర్మార్గులు వైసీపీ నేతలని ఆయన ఘాటుగా విమర్శించారు. యువతను సన్మార్గంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## విధినిర్వహణలో తనువు చాలించిన ఆర్టీసీ కండక్టర్ రాముడు

నివాళులర్పించిన ఆర్టీసీ అధికారులు



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు డిపో కండక్టరు జెటి. రాముడు ఆదివారం నాడు విధి నిర్వహణలో భాగంగా జమ్మలమడుగు టు తిరుపతి మరియు తిరుపతి నుండి జమ్మలమడుగు ఆర్టీసీ బస్సుకు లారీ ఢీకొన్న ప్రమాదంలో తనువు చాలించినారు. రాముడు పార్థివ దేహాన్ని, ప్రజా రవాణా సంస్థ, కడప జోనల్, కార్య నిర్వహణ అధికారి గిడుగు వెంకటేశ్వరరావు, కడప జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి , జమ్మలమడుగు డిపో మేనేజర్ పి.వి.ప్రవీణ్ మరియు జమ్మలమడుగు డిపో సిబ్బంది అందరూ మోరగుడి గ్రామం లోని వారి స్వగృహం నందు ఘనంగా నివాళులు అర్పించినారు. కడప జోన్ కార్యనిర్వాహణ అధికారి గిడుగు వెంకటేశ్వరరావు, కడప జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి రెడ్డి రాముడు కుటుంబ సభ్యులను ఓదార్చారు సంస్థ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినారు.

## బేటి బచావో బేటి బడావో పై విద్యార్థులకు అవగాహన



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ శక్తి భవన్ లో సోమవారం నూరు రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బాలికోన్నత పాఠశాల లోని భేటీ బచావో బేటి బడావో బాల్యవివాహాల అనర్థాలపై దయేరియా నివారణ పై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి మహిళలకు వన్ స్టాప్ సెంటర్ గురించి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టడం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన భేటీ బచావో బేటి బడావో పై అందరు అవగాహన కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, ఏసి డిపిఓ సరళా దేవి, చంద్ర వన్ స్టాప్ సెంటర్ చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి గట్టి షాక్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని పొట్లదుర్తి గ్రామంలో సోమవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు సమక్షంలో గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, కంచెం రెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి సుమారుగా 90 కుటుంబాలు చేరాయి. అనంతరం సురేష్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వము లాగా కక్ష సాధింపులు చేయమని ప్రజలకు ప్రతి ఒక్కరికి న్యాయం చేయడంలో టిడిపి ప్రభుత్వం ముందు ఉంటుందని చెప్పారు. పొట్లదుర్తి గ్రామంలో సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి మెర్చి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సుబ్బారెడ్డి పి రాజారెడ్డి, శివరాం రెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి అంకిరెడ్డి, భాస్కర్ రెడ్డి, పెద్దయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీకి ఎంపిక



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తెలిపారు. సోమవారం ఆ కళాశాల నందు ఎంపికైన విద్యార్థిని బి.నవనీతను అధ్యాపక బృందం అభినందించారు. కళాశాల వ్యాయామ అధ్యాపకుడు బాలకొండ గంగాధర్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర లు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో జరిగిన ఫ్లోర్ బాల్ పోటీల ఎంపిక సందర్భంగా తమ కళాశాల విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరచిందన్నారు. అలాగే ఈనెల 18,19,20 తేదీల్లో హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర జట్టు తరఫున ఆడేందుకు సిద్ధమైనట్లు వెల్లడించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ నాగలక్ష్మిదేవి, ఆంగ్ల అధ్యాపకుడు అరవింద్, లైబ్రరీ విభాగాధిపతి మాధవరావు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మెళుకువలు పాటిస్తే టమోటా,వేరుశనగల్లో అధిక లాభాలు

ఏవో నాగప్రసాద్,హెచ్ఓ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్: మదనపల్లి మండలంలోని వేంపల్లి మరియు చీకలబైలు రైతుసేవా కేంద్రాల పరిధిలో మదనపల్లి వ్యవసాయ అధికారి నాగప్రసాద్, ఉద్యాన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డిలు సోమవారం సంయుక్తంగా పర్యటించి రైతులకు ఖరీఫ్ నందు వేరుశనగ,టమోటా తదితర పంటల్లో మండల సాగులో చేపట్టవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనశుద్ధి చేసిన తర్వాతే పంటలు విత్తుకోవాలని,రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకుని అందులో వచ్చిన ఫలితాల ప్రకారం ఎరువులు వాడకాన్ని చేపట్టాలని,అలాగే జీవన ఎరువులు వాడకం చేపట్టాలని వ్యవసాయ అధికారి తెలిపారు. సూక్ష్మ నీటిపారుదల,టమోటా సాగు,పళ్ల తోటల్లో తీసుకోవలసిన చర్యలు గురించి ఉద్యాన అధికారి రైతులతో సమావేశంలో చర్చించి తదుపరి పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు,మరియు వేంపల్లి ఉద్యాన సహాయకురాలు కుసుమ,చీకలబైలు వ్యవసాయ సహాయకులు తేజ పాల్గొన్నారు.

# డ్రైవర్లు హెల్మెట్ ధరించాలి

ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం పులివెందులటౌన్ నలంద కాలేజి విద్యార్థులకు హెల్మెట్ వాడకముపై ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా ఇన్‌స్పెక్టర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బైకు రైడర్లు, పిల్లాన్ రైడర్లు హెల్మెట్ పెట్టుకోక పోవడము వల్ల, కారు డ్రైవర్లు షీట్ బెల్ట్ పెట్టుకోక పోవడము వల్ల ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. చాలామంది తక్కువ దూరమే కదా అని హెల్మెట్ వున్నా కూడా పెట్టుకోకుండా నిర్లక్ష్యము చేస్తుంటారని అలా చేయకుండా ఇంటినుండి బయటకు వెళితే హెల్మెట్ ధరించుట అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధముగా మిగతా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, ట్రిపుల్ రైడింగ్ నకు దూరముగా వుండాలని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా చైతన్యము నింపుటకు ఈ కార్యక్రమము చేపట్టడము జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నలంద స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గృహాలను డిసెంబర్ నెల లోపల పూర్తి చేయాలి: ఎంపీడీవో



వీరబల్లి, మేజర్‌న్యూస్ : 2022-23 ఆర్థిక సంవత్సరం లో మంజూరైన ప్రభుత్వ గృహాలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు అసిస్టెంట్ ఇంజనీర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022- 2023 సంవత్సరమునకు గాను మండలంలో ని 1043 లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు కాగా వాటిలో 667 పక్క గృహాలు మాత్రమే పూర్తి అయినట్లు ఆయన చెప్పారు మిగిలిన 367 గృహాలను వెంటనే పూర్తి చేయాలన్నారు అందుకు కావలసిన మెటీరియల్ సిమెంటు డబ్బులు ఇవ్వడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు వివిధ దశలలో ఉన్న గృహాలను డిసెంబర్ లోగా పూర్తి చేయలేకపోతే ఆ ఇండ్లను రద్దు చేయబడుతుందని చెప్పారు 2025 సంవత్సరంలో ప్రభుత్వం పక్కా గృహాలు కొత్తవి మంజూరు చేయబడతాయి అన్నారు. గతంలో మంజూరైన వాటికి పూర్తి చేయకపోతే వారి పక్కా గృహాలు రద్దు చేయడమే కాకుండా ఎటువంటి బిల్లులు ఇవ్వమన్నారు ఇది గమనించి ప్రతి లబ్ధిదారుడు వెంటనే పూర్తికాని పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనవారిపల్లె బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ డేట్ స్టాంప్ సీల్ కనబడుటలేదు

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు సబ్ డివిజనల్ పరిధిలో కొండాపురం మండలం తాళ్ల పొద్దుటూరు సబ్ ఆఫీస్ పరిధిలో ఉన్న కోనవారిపల్లె బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ డేట్ స్టాంప్ సీల్ కనబడుటలేదని ఇంచార్జ్ పోస్ట్ మాస్టర్ కే.నవీన తెలియజేశారు. డేట్ స్టాంప్ సీల్ బ్రాంచ్ ఆఫ్ పరిధిలో అన్నిచోట్ల వెతికామని ఎవరికైనా కనిపిస్తే తమకు దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో గానీ, తాళ్ల పొద్దుటూరు పోలీస్ స్టేషన్‌లో గాని అందజేయాలని ప్రజలకు తెలియజేశారు.

## 17న జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

ముత్యాల పెంచలయ్య

రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : ఈనెల 17న పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఉద్యోగం మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ జాతీయ సంస్థ అయినా 24/7 ఏ ఐ ఉద్యోగుల భర్తీ చేసేందుకు మ్యూజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల సమస్యల అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదు

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. అర్జీలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలి. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం కోడివాండ్ల పల్లెకు చెందిన చిన్న రెడ్డమ్మ.... తనకు గతంలో వితంతు పింఛను వచ్చేదని... అనారోగ్యం కారణంగా చికిత్స కొరకు హైదరాబాద్ కి వెళ్లడం వల్ల నా పెన్షన్ నిలిపివేశారు. ప్రస్తుతం నాకు వితంతు పింఛన్ ను పునరుద్ధరించాలని జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. మదనపల్లి మండలం వేంపల్లి గ్రామం కోళ్లవారిపల్లె దళితవాడకు చెందిన ఎలుట్ల యశోదమ్మ.... నేను నా భర్త కూలి నాలి చేసుకుని జీవనం గడిపే వారము. అనుకోకుండా రోడ్డు ప్రమాదం



లో నా భర్త మృతి చెందాడు. నాకు ఎలాంటి జీవనాధారం లేదు. ఏదైనా ఆర్థిక సహాయం మంజూరు చేసి ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. రాయచోటి మండలం వద్ల చెరువు పోస్టు దిగువ మాదిగ పల్లెకు చెందిన బుసపోగుల సుచిత్ర.... నిరుపేదలైన తమకు నివసించడానికి ఇంటి స్థలం మరియు ఇంటిని మంజూరు చేయవలసిందిగా జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్‌తో పాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్‌లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ మాటాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి 25 వరకు పెన్షన్ వెరిఫికేషన్



కలసపాడు మేజర్ న్యూస్ :మండలంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగు కొత్తగా పింఛన్ తీసుకున్న పింఛన్దారులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈనెల 15 నుండి 25వ తేదీ వరకు కడప రిమ్స్ ఆస్పత్రి నందు నిర్వహించబడునని ఎంపీడీవో, కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మండలంలో 294 కొత్త పెన్షన్లు ఉన్నాయని, వీటిలో 248 ఆర్థోపెడిక్, 27వినికిడి లోపం పెన్షన్లు, 15 కంటిచూపు లోపం, పెన్షన్లు, నాలుగు మతిస్థిమితం లేని పెన్షన్లు ఉన్నాయి. అయితే ప్రస్తుతం మండలంలో చాలామంది స్థానిక జిల్లాలో సదరం క్యాంపులలో కాకుండా, ఇతర జిల్లాల నుంచి సదరం సర్టిఫికెట్ తీసుకొని వచ్చిన వారిని, కడప జిల్లా రిమ్స్ హాస్పిటల్ నందు, సర్టిఫికెట్ల పరిశీలన జరుగునని, మండలంలోని పెన్షన్దారులందరూ, కడప రిమ్స్‌కు హాజరు కావాలని అందరికీ నోటీసులు జారీ చేశామని తెలిపారు.

# అనాదిగా మొహరం వేడుకలు

## ప్రత్యేక అలంకరణలో పీర్లు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలో పూర్వం నుండి మొహరం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు హిందూ ముస్లింలు ఐకమత్యంగా పీర్ల ఊరేగింపులో పాలుపంచుకుంటారు మొహరం పండుగ రోజున జన సందోహం మధ్య చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ గ్రామాల్లో పీర్ల ఊరేగింపులో భక్తి శ్రద్ధలతో పాల్గొంటారు. అర్కట వేముల గ్రామంలో మొహరం పండగ సందర్భంగా సోమవారం రాత్రి గ్రామంలోని రెండు పీర్ల చావిడిలో ప్రత్యేక అలంకరణలో ఉన్న చిన్న పీర్లను ఊరేగింపు నిర్వహించారు మంగళవారం రాత్రి జీవన్న స్వామి పీరు ఊరేగింపు బుధ గురువారాల్లో ఓల్ కొండన్న స్వామి పీర్ల ఊరేగింపు ప్రత్యేకత సంతరించుకుంటుంది. టంగుటూరు గ్రామంలో పీర్లచావిడిలో పీర్లను ప్రత్యేక పూల భాషిక్యాలతో అలంకరించారు. బుధవారం సాయంత్రం బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరును అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించనున్నారు.

# కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులివ్వాలి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో ఉన్న భూమి చేసుకునే కౌలు రైతుల పేర్లను గుర్తించి వారికి సిసిఆర్సి గుర్తింపు కార్డులను వెంటనే మంజూరు చేయాలని, తాసిల్దార్, కృష్ణ కుమార్, మరియు మండల వ్యవసాయాధికారి, జాకీర్ షరీఫ్ అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీఆర్వోల సమావేశంలో, రైతుల సమస్యల పైన మాట్లాడుతూ, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో, భూములు చేసుకొనే కౌలు రైతులకు కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం మండలంలో 229 గుర్తింపు కార్డులు ఇవ్వాలని చెప్పారు. మండలానికి ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ఏవో షరీఫ్ మాట్లాడుతూ, మండలంలో ఖరీఫ్ సీజన్లో, 200 హెక్టార్ల మినుము , 50 ఎకరాల మొక్కజొన్న, చెరకు 100 ఎకరాలు, వరి నారు దశలో ఉందని తెలిపారు. ప్రస్తుతం సబ్సిడీలు కింద రైతు సేవ కేంద్రంలో పచ్చిరొట్టె ఎరువులు ఇచ్చామని తెలిపారు. రైతులందరూ ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారి ఇచ్చే సలహాలు పాటించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

# దళితుడు ప్రభాకర్ పై హత్య యత్నం చేసిన వెంకట సుబ్బారెడ్డిని అరెస్టు చేయాలి



కడప రిమ్స్ మేజర్ న్యూస్: ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరుకు చెందిన దళితుడు కదిరి ప్రభాకర్ పై దాడి చేసి వేడి నూనె శరీరం పై పోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై పౌర హక్కుల సంఘం కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు వంగిమల రమణయ్యలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న కదిరి ప్రభాకర్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇందులో భాగంగా బాధితుడు బంధువులను, డాక్టర్లను, పోలీసు అధికారులను కలిసి వాస్తవాలు సేకరించామన్నారు. గత 12 వతేదీ కదిరి ప్రభాకర్ బంధువు పక్క గ్రామం గంగ పేరూరులో చనిపోయిన సందర్భముగా అంత్యక్రియల కోసం ప్రభాకర్ వెళ్ళడం జరిగిందని సాయంత్రం అంత్యక్రియలు ముగించుకొని సొంత గ్రామమైన పెన్న పేరూరుకు చేరుకున్నాడని ఉదయం నుండి భోజనం చేయనందున కళ్ళు తిరుగుతున్న కారణంగా పెన్న పేరూరు లోని చిల్లర అంగడి నిర్వహిస్తున్న గజ్జల వెంకట సుబ్బారెడ్డి దుకాణం వద్దకు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో వచ్చి నీళ్ల ప్యాకెట్టు అడిగాడని వారు తెలిపారన్నారు అప్పటికే నీరసంగా ఉన్న ప్రభాకర్ నిలబడలేక అంగడి ముందు ఉన్న అరుగు మీద కూర్చోవడంతో. అది చూసిన చిల్లర అంగడి యజమాని గజ్జల వెంకటసుబ్బారెడ్డి కోపంతో “మాల నా కొడకా “మా అరుగు మీదనే కూర్చుంటావా ! అని కుల అహంకారంతో కులం పేరుతో దూషిస్తూ అక్కడే ఉన్న కట్టె తీసుకొని ప్రభాకర్ ను కొట్టడంతో స్పృహ కోల్పోయే పరిస్థితిలో ఉన్న ప్రభాకర్ నీళ్లు తాగి వెళ్లిపోతానని గజ్జల వెంకటసుబ్బారెడ్డిని వేడుకోగా, మళ్లీ నాకు ఎదురు చెబుతావా అని ఇంట్లో బజ్జీలు, వడలు కోసం కాగుతున్న వేడి నూనెను ప్రభాకరపై పోసాడని చెప్పారన్నారు అప్పటికే నీరసంగా ఉన్న ప్రభాకరు పై నూనె పోయడంతో లేవలేకపోయాడని అక్కడున్న కొంతమంది ప్రభాకర్ భార్య జయమ్మకు విషయం తెలుపగా ఆమె వచ్చి భర్తను ఆపరిస్థితిలో చూసి వెంకట సుబ్బారెడ్డిని ప్రశ్నించగా ఆమెను కూడా కులం పేరుతో తిట్టి, నీ భర్తను అంగడి వద్ద నుండి వెంటనే తీసుకొని పో !అని గద్దించాడనీ బాధితులు కమిటీ ముందు వాపోయారని తెలిపారు ప్రభాకర్ భార్య జయమ్మ భర్తను ఆటోలో ఇంటికి తీసుకొచ్చి బట్టలిప్పి చూడగా మర్మావయాలనుండి ఎదురొమ్ముల వరకు విపరీతమైన బొబ్బలు వచ్చినాయని ఆమె కమిటీకి తెలిపిందన్నారు ఆ రాత్రి సమయంలో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో చికిత్స కోసం మరుసటి రోజు ఉదయం 13 వ తేదీ కడప రిమ్స్ కు చికిత్స కోసం చేర్పించామని ఆమె వాపోయిం దన్నారు .రిమ్స్ ఔట్ పోస్ట్ పోలీసులు బాధితుని వాంగ్మూలం తీసుకోవడం జరిగిందని చెప్పారు డాక్టర్ కథనం మేరకు కాలుతున్న వేడి నూనె వలన 25 శాతం శరీరం కాలిపోయిందని, ప్రాణాపాయం లేదని కమిటీకి చెప్పారన్నారు కూలి నాలి చేసుకునే ప్రభాకర్ కుటుంబం ఈ సంఘటనతో జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉందని ఈ సంఘటనపై జిల్లా పోలీసు అధికారులు నిష్పక్షపా తంగా దర్యాప్తు చేసి, దాడి చేసిన వారి పై ఎస్సీ ఎస్టీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు ను కూడా గజ్జల వెంకటసుబ్బారెడ్డి పై నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేస్తోందన్నారు అంతేకాకుండా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కదిరి ప్రభాకర్ కుటుంబానికి చట్టపరంగా రావాల్సిన నష్టపరిహారం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# ఈ ఆకులు వరం కన్నా ఎక్కువే..

## ఉదయాన్నే నాలుగు తింటే దెబ్బకు వ్యాధులన్నీ పరార్..



వీరబల్లి, మేజర్‌న్యూస్ : ఉరుకులు పరుగుల జీవితం.. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. అయితే.. మంచి జీవనశైలి అనుసరించడం, ఆహారం తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. మనం తినే ఆహారంలో ఆకుకూరల్లో మెంతికూర ఒకటి.. వాస్తవానికి మెంతులు చేదు అనిపిస్తాయి.. కానీ మెంతికూర మాత్రం రుచికరంగా ఉంటుంది. ఈ మెంతికూరలో అనేక ఔషధ గుణాలున్నాయి. మెంతిఆకులు పలు సమస్యలకు అద్భుత నివారిణిగా పనిచేస్తాయి.. మెంతి కూరను రోజుకు రెండుసార్లు తీసుకుంటే, అది శరీరంలో ఉండే వ్యర్థాలన్నింటినీ బయటకు తీసి పేగులను శుభ్రపరుస్తాయి.. ఈ ఆకులో అనేక విటమిన్లు, పోషక పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆర్థరైటిస్ నివారణకు సహాయపడతాయి.. అయితే.. మెంతి ఆకులను ఉదయాన్నే నమిలి తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. మెంతి ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే పరగడుపున మెంతి ఆకులను తినడం వల్ల దీనిలోని ఔషధాలు పలు సమస్యలతో పోరాడి మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయి.. అందుకే.. ఉదయాన్నే నాలుగు నుంచి కొన్ని మెంతి ఆకులను నోటిలో వేసుకునితింటే ఈ ప్రాణాంతక వ్యాధి తొలగిపోతాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయాన్నే మెంతి ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి..

**మెంతి ఆకుల ప్రయోజనాలు....**

మెంతికూరలో విటమిన్ ఎ, సి, ఇ, బి-కాంప్లెక్స్, కాల్షియం, పొటాషియం, ప్రొటీన్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా మన శరీరానికి పోషకాలు అందుతాయి. మెంతి ఆకుకూరల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధులతో పోరాడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతికూర నమలడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం గుండె వేగాన్ని అదుపులో ఉంచుతాయి. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెంతి ఆకుకూరల్లో పీచు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీనివల్ల జీర్ణవ్యవస్థ కూడా బాగుంటుంది. ఇది మలబద్దకం, ఇతర జీర్ణ సంబంధిత రుగ్మతలను కూడా నివారిస్తుంది. మెంతికూరలో విటమిన్ ఎ, ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అలెర్జీలను కూడా తగ్గిస్తుంది. మెటబాలిజంను పెంచడంలో మెంతులు సహకరిస్తాయి. ఇది బరువును అదుపులో ఉంచుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. శరీరంలో శక్తిని పెంచుతుంది. మెంతులు దాని యాంటీఆక్సిడెంట్ లక్షణాల వల్ల శరీరంలోని ఫ్రీ రాడికల్స్ పోరాడటానికి సహాయపడుతుంది. ఇది శరీరాన్ని డిటాక్స్‌పై చేస్తుంది. ఇంకా అనేక వ్యాధులను నివారిస్తుంది. కావున ఇన్ని లాభాలున్న మెంతికూర ఆకులను ఉదయం నిద్ర లేవగానే నమలి తినడం వల్ల శరీరానికి చాలా మంచిది.. ఇప్పటినుంచే ట్రై చేయండి..

# జామ పండులో పోషకాలు అధికం

## జామకు ఏ మందులు పెట్టి మాగ పెట్టాల్సిన అవసరం లేదు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : మనలో చాలా మంది అధిక ధరలు ఉన్న పండ్లు, మంచి రంగులో ఉండే పండ్లు మాత్రమే మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు. ఎంత ఎక్కువ ధర పెట్టి కొంటే ఆ పండు అంత మంచిదని భావిస్తూ ఉంటారు. కానీ పండ్లల్లో అన్నింటి కంటే జామపండు మేలైన పండని నిపుణులు చెబుతున్నారు. పది రకాల పండ్లను తినడానికి ఒక జామపండును తింటే మన శరీరానికి కావల్సిన పోషకాలన్నీ లభిస్తాయని వారు చెబుతున్నారు. అలాగే జామపండు మనకు సంవత్సరమంతా లభిస్తుంది. అలాగే చాలా తక్కువ ధరలో లభిస్తుంది. ఎవరైనా దీనిని సులభంగా కొనుగోలు చేసి తీసుకోవచ్చు.అలాగే జామచెట్లను పెంచడానికి ఎక్కువగా ఎరువులు, పురుగు మందులు వాడాల్సిన అవసరం ఉండదు. ఇతర పండ్లను పూర్తిగా పక్వానికి రాకముందే సేకరించి కార్బైడ్ పెట్టి మగ్గించి అమ్ముతూ ఉంటారు. కానీ జామకాయలను మనం పక్వానికి రాకముందే కోయలేము. పక్వానికి రాని జామకాయలను మనం అస్సలు తినలేము. కనుక వీటిని మనం అస్సలు కల్తీ చేయలేమని వీటిని తీసుకోవడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల జామకాయలో 45 నుండి 50 క్యాలరీల శక్తి, 200 మిల్లీ గ్రాముల విటమిన్ సి ఉంటుంది. మామిడికాయ, అరటిపండ్లను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరుగుతాయి. కానీ జామకాయలను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.అలాగే జామపండ్లను తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలు మన దరి చేరుకుండా ఉంటాయి. జామకాయలను తినడం వల్ల పనితీరు మెరుగుపడుతుంది. రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది. శరీరంలో ఇన్ ఫ్లామేషన్ తగ్గుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుంటా ఉంటాము. ఈ విధంగా జామకాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని రోజుకు ఒకటి చొప్పున అందరూ తప్పకుండా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

# కలర్‌తో క్యాన్సర్

## చికెన్ పకోడా, గోబి తింటే అంతే సంగతులు



పులివెందుల మేజర్‌న్యూస్ : గ్రామాలలో, పట్టణాలలో సాయంత్రం పూట వేస్తున్న చికెన్ పకోడా, గోబి మంచూరియా, తదితర కలర్ కలిపిన పదార్థా లను తింటే అనేక రోగాల బారిన పడతారని డాక్టర్లు, నిపుణులు చెప్తున్నారు. అయితే ప్రజలు వాటిని లెక్కచేయకుండా ఎర్రగా కలర్ కలిపిన గోబి చికెన్ పకోడా తదితర వాటిని తినడం వలన క్యాన్సర్, గ్యాస్ ట్రబుల్, పలు సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు చెప్తున్నారు. కానీ ప్రజలు మాత్రం వారి మాటలు లెక్క చేయకుండా సాయంకాల సమయంలో వీధులలో వేస్తున్న చికెన్ పకోడా బండ్ల వద్దకు గోబి బండ్ల వద్దకు పరుగులు తీస్తూ తింటున్నారు.కానీ వాటి వల్ల కలిగే దుష్ప్రయోజనాలను గుర్తించకపోవడం చాలా బాధాకరమని వారంటున్నారు. చికెన్ పకోడా, గోబి విధులలో బండ్లపై పెట్టి అమ్ముతూనే ఉన్నారు .వాటిపై ఎలాంటి రక్షణ లేకుండా వేయడంతో గాలిలో దుమ్ము వాటిపై పడడంతో కడుపులో నులి పురుగులు పడే ప్రమాదం ఉంది, ఎక్కువగా పిల్లలకు చికెన్ పకోడా, గోబి మంచూరియా, ఇలాంటి వాటిని పెద్దలు ఇంటికి వెళ్లేటప్పుడు బండ్లపై కట్టించుకుని వెళ్లడం ఇకనైనా మానుకోవాలని, చికెన్ పకోడా గోబీ మంచూరియా ఇంట్లోనే కలర్ లేకుండా చేసుకొని తింటే మంచిగా ఉంటుందని ప్రజలంటున్నారు. వారాల తరబడి అదే నూనెను మార్చకుండా అలాగే కాంచడంతో ఆ నూనెలో వేయించిన వాటిని తింటే అనారోగ్య పాలవుతాం.ఎవరు ఎన్ని మంచి మాటలు చెప్పినా వాటిని ఏమి లెక్కచేయకుండా తినడంతో అనారోగ్య పాలయ్యే అవకాశం ఉంది, వీధులలో వేసే బండ్ల పైనే కాక పెద్ద పెద్ద హోటల్లో కూడా ఈ కలర్ కలిపిన చికెన్ పకోడా, గోబి మంచూరియా లాంటి పదార్థాలు తినడంతో క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని ప్రజలు అనారోగ్య పాలు కాకుండా ఈ హోటల్ లపై, గోబి మంచూరియా, చికెన్ పకోడా బండ్లపై, ఫుడ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి ప్రజలను ఆరోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ఫుడ్ కలర్ కలిపి అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్




రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో జేసీ అధ్యక్షతన కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జూలై 18 నుంచి ఆగస్టు 2 వరకు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న ఎడల ఇంటి వద్దకు ఆరోగ్య కార్యకర్తలు పరీక్ష చేయడానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలేదా ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండిటి మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపును పటిష్టంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కె. కొండయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా మొత్తము 1237 టీములు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వ్యాధి లక్షణాలు పరిశీలిస్తారన్నారు. ఈ సర్వే పరిశీలించడానికి 502 మంది సూపర్వైజర్లు నియమించారన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ... ఈ సర్వేలో అనుమానంగా ఉన్న వారిని గుర్తించి వైద్యాధికారులు పరిశీలించి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ మందులు వెంటనే అందజేస్తారన్నారు. కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయన్నారు.

# "హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి




కడప, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, జి. శ్రీదేవి, గౌరవ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి ఆదేశానుసారంగా కె ప్రత్యూష కుమారి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఇన్‌చార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై గౌరవనీయులైన హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో,ర్యాలీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి ఎర్రముక్కపల్లి సర్కిల్ వరకు, ఎర్రముక్కపల్లి సర్కిల్ నుండి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ జరిగినది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి మరియు వారి సిబ్బంది, పారా లీగల్ వాలంటీరులు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.